తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం 08 జూలై 2026
పేజీలు : 8
Follow :



# ప్రతి అర్హుడి ఓటును కాపాడటం ప్రతి కార్యకర్త బాధ్యత

**❑ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో బూత్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేయాలి**

**❑ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**చందంపేట జూలై 07 (జనంసాక్షి)**

చందంపేట నేరేడుగొమ్ము మండలాల కాంగ్రెస్ పార్టీ బూత్ ప్రతినిధులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై అవగాహన సదస్సులో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగిపోకుండా బూత్ ప్రతినిధులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కాకుండా చేయాలనే ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ కుట్రలు చేస్తోందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి కాంగ్రెస్ పార్టీతో పాటు ఆ పార్టీకి మద్దతుగా ఉన్న ఓటర్ల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఓటు హక్కు కల్పించి, వారి హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాల్సిన బాధ్యత బూత్ ప్రతినిధులదేనని అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించి, దరఖాస్తు పత్రాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నింపించి, నిర్ణీత గడువులోగా నమోదు చేయించాలని సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులు, బూత్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ప్రతి అర్హుడి ఓటును కాపాడగలమని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, ఎవరి ఓటు కూడా అనవసరంగా తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుకుగా పనిచేస్తున్న బూత్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, నల్లగొండ పార్లమెంట్ సమన్వయకర్త ఎం.ఏ. సిరాజ్ ఖాన్, దేవరకొండ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, చందంపేట మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు ఏడుపుల గోవింద్ యాదవ్, చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు వాంకునావత్ బిక్కు నాయక్, మాజీ మండల అధ్యక్షులు జరుపుల బధ్యా నాయక్, లోకసాని కృష్ణయ్య, మాజీ మండల ప్రాదేశిక సభ్యుడు కోతి యుగేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, నియోజకవర్గ సమన్వయకర్త కొర్ర రాంసింగ్, చందంపేట, నేరేడుగొమ్ము మండలాల సర్పంచుల వేదిక అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బూత్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లు

**పట్టించుకోని విద్యుత్ అధికారులు..**

**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**



**మోత్కూరు జూలై 7 (జనం సాక్షి)**

మోత్కూర్ మండలం కేంద్రంలోని అనాజిపురం గ్రామంలో పలుచోట్ల విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా కిందకు వేలాడుతూ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాల్లో తక్కువ ఎత్తులో ఉన్న ఈ వైర్ల కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామస్తులు పలుమార్లు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందించడం కంటే ముందస్తుగా చర్యలు తీసుకుని విద్యుత్ వైర్లను సరిచేయాలని వారు కోరుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న వైర్ల పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు, పశువుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లను వెంటనే మరమ్మతు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాలడుగు చేనేత సహకార సంఘం పాలకవర్గం ఏకగ్రీవం

**అధ్యక్షులుగా పసునూరి ప్రభాకర్ ఎన్నిక**

**నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం**

**మోత్కూర్ జూలై 7 (జనంసాక్షి)**

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 10న జరగనున్న చేనేత సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మోత్కూరు మండలం పాలడుగు చేనేత సహకార సంఘం పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సోమవారం సాయంత్రం నామినేషన్ల స్వీకరణ గడువు ముగియగా, అన్ని పదవులకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలవడంతో పాలకవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మారోజు శ్రీనివాస్ ప్రకటించారు. సంఘం అధ్యక్షులుగా పసునూరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా మూషం సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మూషం స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా మూషం లక్ష్మయ్య, గోశిక నరేందర్, జెల్లా సులోచన, గుండు కళావతి, జెల్లా మురళి, మూషం శ్రీనివాస్ (సత్తయ్య కుమారుడు) ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి మారోజు శ్రీనివాస్ నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పసునూరి ప్రభాకర్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం, సంఘం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సభ్యులందరి సహకారంతో పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి మారోజు శ్రీనివాస్, నూతన పాలకవర్గ సభ్యులు, చేనేత కార్మికులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య

**ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జనంసాక్షి :**

జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం సుజాతనగర్ మండలంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాల పనితీరుతో పాటు ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా సుజాతనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, విద్యార్థుల హాజరు, బోధన తీరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, నాణ్యమైన, పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకుని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందేలా ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అనంతరం సుజాతనగర్ మండలం రాఘవాపురం గ్రామంలోని పలు వార్డుల్లో ఇంటింటా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు)తో మాట్లాడారు. గ్రామంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలు, విధులు నిర్వహిస్తున్న బీఎల్వోల సంఖ్య, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. అధికారులు స్పందిస్తూ గ్రామంలో ఇప్పటివరకు 1,400 ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు వివరించారు. బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీతో పాటు ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ నిర్ణీత గడువులోగా ఫారాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిని బీఎల్వోలు తప్పని సరిగా సందర్శించి అర్హులైన

మిగతా 2లో

# గోపాలపురం, ఎల్బీనగర్‌లో జోరుగా ఎస్ఐఆర్

## ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు అండగా బీఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం నగర పరిధిలోని గోపాలపురం, ఎల్బీనగర్ ప్రాంతాల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు, పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తూ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, బిఎల్ఏలు దేవభక్తుని కిషోర్ బాబు, గొల్లపూడి రాంప్రసాద్ బీఎల్ఓ వల్లపుదాసు హనీషాతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఇంటిని సందర్శిస్తున్నారు. ఓటర్లను నేరుగా కలుసుకుని వారి వివరాలను పరిశీలిస్తూ, అవసరమైన చోట సవరణలు చేయిస్తూ, ఫారమ్‌లను పూరించడంలో సహకారం అందిస్తున్నారు. ఎలాంటి అర్హత కలిగిన ఓటరు జాబితా నుంచి తప్పిపోకుండా, ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా నమోదు చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. 2002 సంవత్సరం నాటి ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని, ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమనే విషయాన్ని వివరిస్తూ, ఓటర్లలో చైతన్యం కల్పిస్తున్నారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ, నమోదు ప్రక్రియను సులభతరం చేయడంలో బీఆర్ఎస్ నాయకులు, బీఎల్ఏలు కీలక పాత్ర పోషిస్తున్నారు.

గోపాలపురం, ఎల్బీనగర్ ప్రాంతాల్లోని ప్రతి వీధిని చుట్టేస్తూ, ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ ఓటర్లను నమోదు ప్రక్రియలో భాగస్వాములను చేస్తున్నారు. సంబంధిత కేంద్రాలకు రావడానికి ఇబ్బంది పడుతున్న వారికి అవసరమైన సూచనలు అందిస్తూ, ఫారమ్‌ల పంపిణీతో పాటు వాటిని సక్రమంగా పూరించేలా సహకరిస్తున్నారు. దీంతో ఓటర్ల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. ఈ రెండు ప్రాంతాల్లో మొత్తం 1,440 మంది ఓటర్లకు గాను ఇప్పటికే 1,300 మందికి పైగా ఫారమ్‌లను పంపిణీ చేశారు. మిగిలిన ఓటర్లను కూడా త్వరితగతిన సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేయడానికి బీఆర్ఎస్ నాయకులు, బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు విలువైనదనే సందేశంతో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా వారు ముందుకు సాగుతున్నారు.

## ఐ ఎన్ టి యు సి పోరాట ఫలితంగా సర్ ఫేస్ కౌన్సెలింగ్ వాయిదా: బిఎం.డి. రజాక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జనంసాక్షి :**
ఐ ఎన్ టి యు సి పోరాట ఫలితంగా సర్ ఫేస్ కౌన్సెలింగ్ వాయిదా పడిన సందర్భంగా పీవీకె 5 గనిలో పిట్ సెక్రటరీ చిలకల రాజయ్య అధ్యక్షతన కార్మికులతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా లోని 150 సర్ ఫేస్ ఖాళీలను మొదటగా పీవీకె 5 జనరల్ అసిస్టెంట్ లతో భర్తీ చేసి మిగిలిన ఖాళీలను సర్ ఫేస్ జనరల్ అసిస్టెంట్ లతో భర్తీ చేయాలని ఐ ఎన్ టి యు సి యూనియన్ యాజమాన్యాన్నీ డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డితో , సింగరేణి అధికారులతో పలుమార్లు జనరల్ అసిస్టెంట్ ల సమస్య పై మాట్లాడించడం జరిగిందన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలసి జనరల్ అసిస్టెంట్ సమస్యను వివరించడం జరిగిందని తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ పా తో కొత్తగూడెం ఏరియా జనరల్ అసిస్టెంట్ లకు న్యాయం చేసే విధంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే సింగరేణి అధికారులు ముందుగా ప్రకటించిన ఈ నెల 8 న జరిగే సర్ ఫేస్ కౌన్సెలింగ్ ను వాయిదా వేయటం జరిగినది. కాని కొన్ని సంఘాలు తామే పోరాటం చేసి కౌన్సెలింగ్ ను వాయిదా వేయించామని చెప్పుకోవడం చాలా విచారకరం అన్నారు. జనరల్ అసిస్టెంట్ ల విషయంలో ఏ యూనియన్ నిజాయితీగా పోరాటం చేస్తుందో కార్మికులు గమనిస్తున్నారు. జనరల్ అసిస్టెంట్ లకు పూర్తిగా న్యాయం జరిగే వరకు కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆధ్వర్యం లో పోరాటం చేస్తామని పీవీకె 5 కార్మికులకు తెలియజేయడం జరిగిందన్నారు. సర్ ఫేస్ కౌన్సెలింగ్ వాయిదా వేయుటకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎం పి రామసహాయం రఘురామారెడ్డి , ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , సి ఉ ఎండీ బుద్ద ప్రకాష్ జ్యోతి , డైరెక్టర్ పా కు ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో మల్లరపు కొమరయ్య, వై శంకర్, ఎం.బాలు, టి నాగార్జున, గోల్కొండ నవీన్ , జెల్లీ కిరణ్ , లగ్గల అజయ్ , రవికాంత్, వీరన్న, హుస్సేన్, గట్టు శ్రీనివాస్, కొమ్ము సాంబయ్య, ఎం ఏ సవీర్, సందీప్, ఇమ్రాన్, రవీందర్, రాజేష్, రామకృష్ణ, మహేష్, మర్రి సందీప్, ఇమ్రాన్, అరుణ్ , హరీష్, నగేష్, నయీం , అనిల్, తార చాంద్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1 కోటి ఉచిత ఇన్సూరెన్స్‌పై అవగాహన సదస్సు



కల్లూరు జూలై 7(జనం సాక్షి)
ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రూ.1 కోటి ఉచిత ఇన్సూరెన్స్ పథకంపై టీఎస్ యుటిఎఫ్ కల్లూరు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్‌బీఐ కల్లూరు శాఖ మేనేజర్ తేజవత్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజీ ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఈ పథకంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎస్ జి ఎస్ పి కింద నమోదు చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.1 కోటి ఉచిత ఇన్సూరెన్స్ సదుపాయాన్ని పొందాలని సూచించారు.
అలాగే ఎస్‌బీఐ వాట్సాప్ బ్యాంకింగ్ సేవలు, యోనో యాప్ ద్వారా అందుబాటులో ఉన్న సేవలు, ప్రభుత్వ ఉద్యోగులకు ఎస్‌బీఐ అందిస్తున్న ప్రత్యేక బ్యాంకింగ్ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఉద్యోగులకు అవసరమైన అన్ని బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కే. విజయ్ కుమార్ ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ జి. సుధీర్, బి. రాంబాబు, బి. లక్ష్మణ్, చావా శ్రీనివాసరావు, టంగుటూరి రాంబాబు, వై. నాగరాజు, ఎన్. మధు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, అందులోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు . అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారం చూపాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే ఈ కీలక కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి ఓటర్ల జాబితా సవరణను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ కృష్ణప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతాల పండగ వేడుకలు



కల్లూరు జూలై 7(జనం సాక్షి) మండల పరిధిలోని లక్ష్మీపురం, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని హనుమా తండా గ్రామాలలో మంగళవారం బంజారా గిరిజన ప్రజలు సాంప్రదాయంగా భావించే సీతాల పండగ వేడుకలను ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ తనస్వగ్రామం హనుమాతాండాలో సితాల భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.లంబాడీ(బంజారా) సంస్కృతిలో సీతాల పండుగకు విశిష్టమైన స్థానం ఉంది. వర్షాకాలం ప్రారంభంలో గ్రామ ప్రజలు, పశు వులు, మూగజీవాలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ తమ ఇలవేల్పు దేవత అయిన సీత్లా భవానీ మాతను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు.ఈ సందర్భంగా గ్రామ పొలిమేరలో పంట పొలాల సమీపంలో సీతాల భవాని అమ్మవార్లకు పసుపు కుంకుమలు పూలు పండ్లు నిమ్మకాయలతో అలంకరణ చేసి వివిధ రకముల నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిమొక్కులుతీర్చుకున్నారు.గ్రామంలో ప్రజలు సుభిక్షంగా ఆరోగ్యంగా జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని,పుష్కలంగా పంటలు పండాలని, పాడి పశువులు, మూగజీవాలు, ఆరోగ్యంగా ఉండాలని, పశు సంపద, పర్యావరణ పరిరక్షణ కోసం వృక్ష సంపద అభివృద్ధి చెందాలని, పల్లెల్లో పచ్చని వాతావరణం నెలకొనాలని సితాల భవాని మాత అమ్మవార్లకుమొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, నాగమణి దంపతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ ప్రసాద్, ధరావత్ రవికుమార్, భానోత్ రాంప్రసాద్,, బానోత్ సూరా నాయక్ ,పి ఆర్ ఏ ఈ ధరావత్ శ్రీనివాస్ నాయక్, బిఎస్ఎన్ఎల్ జే టి ఓ ధర్మానాయక్, గ్రామ సర్పంచ్ రవీంద్ర కుటుంబ సభ్యులు, పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ నిబంధనలో మార్పులను రైతులు గమనించాలి. జెడిఎ వినోద్ కుమార్

**కనగల్లు, జూలై 7 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం యూరియా బుకింగ్ చేసుకునే నిబంధనలో మార్పులు చేసినట్లు ఈ విషయాన్ని రైతులు గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. కనగల్ మండల కేంద్రంలో వరి నాట్లను వ్యవసాయ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెడిఎ వినోద్ కుమార్ మాట్లాడుతూ రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు యూరియాను ఒకేసారి బుకింగ్ చేసుకొని పొంద వచ్చునని 2రెండు ఎకరముల నుంచి 5 ఎకరముల వరకు రెండు విడతలలో (50./.- 50'/.) ప్రభుత్వం కేటాయించిన విధంగా బస్తాలను పొందేందుకు వీలు ఉంటుందని, ఐదు ఎకరములు పైబడిన రైతులకు మూడు విడతలలో (40:,30:,30) శాతంబుకింగ్ చేసుకుని తీసు కోవడానికి వీలు కలుగుతుంద ని పేర్కొన్నారు. ఒక విడత బుకింగ్ అయిన తర్వాత మరో 20 రోజులు ఆగి బుకింగ్ చేసుకోవాలన్నారు. రైతు ప్రయోజనాల కోసమే ఈ మార్పులను తీసుకువచ్చినట్టు గుర్తు చేశారు. ప్రభుత్వం



గుర్తించిన ఏడు రకాల వరి విత్తనాలని రైతులు నాటాలని జెడిఎ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. బిపిటి 5204, జైశ్రీరామ్, ఆర్ ఎన్ ర్15048, హెచ్ఎంటి సోనా, కే ఎన్ ఎం 1638 సన్న రకాలను రైతులు పండించినట్లయితే మద్దతు ధరతో పాటు క్వింటాల్కు 500 రూపాయల బోనస్ను ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు యాజమాన్య పద్ధతులను పాటిస్తూ నత్రజనిని మూడు దఫలుగా వేసుకోవాలని అలాగే భాస్వరం ఎరువులు విడతలవారీగా చల్లారని రైతులకు సూచించారు. జె డి ఏ వెంట మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్, కనగల్ ఏఈఓ ఎం మురళీధర్, రైతులు ఉపేందర్ గిరి తదితరులు ఉన్నారు.



# పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా మాడుగుల నవీన్ కుమార్

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షులుగా మాడుగుల నవీన్ కుమార్ నియమితులయ్యారు. మంగళవారం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. మాడుగుల నవీన్ కుమార్ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, నాయకులు ఉప్పల సత్యనారాయణ, గుండా వెంకన్న, ఓరుగంటి రామ్మూర్తి ,మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

### మహాజన నేత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

### జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసిన నాయకులు



**చండూరు, జూలై 07 (జనంసాక్షి)**
మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాజన నేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 62వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ ) జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ, ఆకారపు యేసు మాదిగలు కలిసి కేక్ కట్ చేసి, అక్కడి వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 32 సంవత్సరాలుగా మాదిగల హక్కుల కోసం, ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ సాధన కోసం నిరంతరం పోరాడిన అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. సమాజంలో తాడిత, పీడిత వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ఆయన కొట్లాడి సాధించారని గుర్తుచేశారు. కులమతాలకు అతీతంగా, ప్రతి ఏటా జూలై 7వ తేదీన మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను అన్ని వర్గాల ప్రజలు పండుగలా జరుపుకోవాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు.?ఈ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాకూబ్, మండల ఉపాధ్యక్షుడు పోలే సురేష్ మాదిగ, ఎంఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి గుండెల శ్రవణ్ మాదిగ, బుషిపాక శంకర్ మాదిగ, గంటెకంపు అశోక్ మాదిగ, బుషిపాక సురేష్ మాదిగ, ఆకారపు చరణ్, సామలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు జిల్లా కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

### జిల్లా వ్యవసాయ శ్రీధర్ రెడ్డి..

**నేరేడుచర్ల (జనంసాక్షి)**
ఫర్టిలైజర్ షాప్ లో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. మండలంలోని జయలక్ష్మి ఫెర్టిలైజర్ షాప్ ని, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిల్ బుక్కులు మరియు స్టాక్ రిజిస్టర్స్,గోడౌన్ లో స్టాక్ ని వెరిఫై చేసి,డీలర్లకు తగు సూచనలు చేస్తూ ఎంఆర్పి ధర కంటే అధికంగా ఎరువులను విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఆదేశించారు. అదే విధంగా రైతులను ఉద్దేశించి జిల్లాలో ఎక్కడైనా సరే అధిక ధరలకు ఎరువులు విక్రయించినట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారి లేదా జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలిపారు. ఇదే విధంగా జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి కావున రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి జావేద్, తదితరులు ,పాల్గొన్నారు.



# కనుల పండువగా శ్రీ పద్మావతి అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

- ౦పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్
- ౦అధిక సంఖ్యలో హాజరైన భక్తులు



**రామన్నపేట, జూలై 7 (జనంసాక్షి):**
మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోని చారిత్రాత్మిక, పురాతనమైన శ్రీ శ్రీ శ్రీ పద్మావతి అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తృతీయ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఇంద్రపాలనగర గ్రామ ప్రజల తరుపున సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ప్రవళిక, వారి కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వేడుకలను వీక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ఈ ప్రాచీన వెంకటేశ్వర స్వామి దేవాలయం తృతీయ వార్షిక కళ్యాణోత్సవాలను ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం మనందరి అదృష్టం అని కొనియాడారు. స్వామివారి కృపతో గ్రామంలో సుభిక్షం, శాంతి నెలకొనాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నపాక పద్మావతి శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణానంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# ఘనంగా నాంపల్లి సీఐ దూది రాజు జన్మదిన వేడుకలు

**మర్రిగూడ, జూలై7 (జనంసాక్షి)**
మర్రిగూడ మండల కేంద్రంలోని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సీఐ దూది రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి నాయకుడు దామెర భీమనపల్లి, మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు ఆధ్వర్యంలో సీఐ దూది రాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిరగోని రవి యాదవ్, మునుగాల నాగిరెడ్డి, నడిమింటి రవి, అంబళ్ల రవి గౌడ్, మునుగాల వెంకటరెడ్డి, కర్నాటి వీరేష్ గౌడ్, సీఐ రైటర్ చిరంజీవి తదితరులు పాల్గొని దూది రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# షాబ్దుల్లాపురం చేనేత పాలకవర్గం ఏకగ్రీవం ఎన్నిక..

### సొసైటీ అధ్యక్షులుగా వర్గాల శ్రీనివాసులు



**కనగల్లు జులై 7 (జనంసాక్షి)**
మండలంలోని షాబ్దుల్లాపురం చేనేత పాలకవర్గాన్ని సొసైటీ సభ్యులు మంగళవారం కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సొసైటీ అధ్యక్షులుగా వర్గాల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా తిరందాసు కనకయ్య, కార్యదర్శిగా కోడి సతీష్, కోశాధికారిగా గంజి ముత్యాలు, డైరెక్టర్లుగా గంజి వెంకటేశం, చేరుపెల్లి హారిక, తిరందాసు రాధా, రాపోలు రవికుమార్, గంజి విశ్వనాథం లు ఎన్నికైనట్లుగా అధికారులు ప్రకటించారు .ఎన్నికైన కార్యవర్గాన్ని సొసైటీ సభ్యులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు. అధ్యక్షులుగా ఎన్నికైన వర్కాల శ్రీనివాసులు మాట్లాడుతూ సభ్యుల సహకారంతో శబ్దలాపురం చేనేత సొసైటీని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.




# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం

## ఇంటర్ విద్యాధికారి బి.సులోచన రాణి

**నేరేడుచర్ల (జనంసాక్షి ):**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అల్పాహారము,మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుందని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి బి.సులోచన రాణి అన్నారు. మంగళవారం డిఐఈఓ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ అందించే ఉచిత విద్యను,సౌకర్యాలను పేద,మధ్యతరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.పిల్లలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని దానికి తగిన సలహాలు సూచనలు అధ్యాపకులు, అధికారులు ఇస్తారని వివరించారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి పాఠాలు బోధించడంతో పాటు భవిష్యత్తు కు సంబంధించిన అవగాహన కల్పిస్తూ జీవితంలో పైకి రావాలంటే ఎలాగో సూచనలు అధ్యాపకులు ఇస్తారని తెలిపారు. కళాశాలలో క్రమశిక్షణతో విద్యార్థులు కలిసి మెలిసి మెలగాలని సూచించారు. క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని అవకాశాల్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం మొదటి సంవత్సరం సైన్స్ విద్యార్థులకు కూడా ప్రభుత్వం ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టిందని, దీంతో సంవత్సరం ప్రారంభం నుంచి ప్రాక్టికల్స్ చేపిస్తారన్నారు. ఈ సంవత్సరం ఇంకా కొత్త అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని అధ్యాపకులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి నీరజ, అధ్యాపకులు పి వెంకటరమణ, ఎం. సైదులు, ప్రణతి, కేఎల్ న్ రావు, జానకిరామ్ రెడ్డి, శ్రీనివాసులు,వెంకన్న, నరేందర్, నరసింహ చారి,అంజయ్య, ప్రసాదు, వీరు,గణేష్,వెన్నెల,అపర్ణ, వీరేష్, సిబ్బంది అన్వేష్, దుర్గయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొత్త విద్యా సంవత్సరానికి నేరేడుగొమ్ములో ఘన శ్రీకారం

**18 పాఠశాలలు విలీనం...**

**నాలుగు పాఠశాలల్లోనే విద్యాబోధన ప్రారంభం**

**కేతపల్లి ప్రభుత్వ పాఠశాలలో రీఓపెనింగ్ నిర్వహించిన ఎంఈఓ బ్రహ్మాచారి**



**చందంపేట జూలై 7(జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వ హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియలో భాగంగా విలీనమైన ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త విద్యా సంవత్సరానికి సోమవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. నేరేడుగొమ్ము మండలంలో గతంలో కొనసాగిన 18 ప్రభుత్వ పాఠశాలలు విలీనమవగా, ప్రస్తుతం కేతపల్లి, ధర్మరేఖ తండా, వైజాగ్ కాలనీ, బచ్చాపురం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే విద్యాబోధన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేతపల్లి ప్రభుత్వ పాఠశాలలో రీఓపెనింగ్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బ్రహ్మాచారి పాఠశాలను పునఃప్రారంభించి విద్యార్థులకు పూలు అందజేస్తూ ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత, పాఠ్యపుస్తకాల పంపిణీ తదితర అంశాలను పరిశీలించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ బ్రహ్మాచారి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మొదటి రోజు నుంచే క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో కేతపల్లి గ్రామ సర్పంచ్ పద్మ?భీమ్‌సింగ్, ఉపసర్పంచ్ కొత్తపెల్లి జంగమ్మ?రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త విద్యా సంవత్సరం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.మండలంలో పాఠశాలల విలీనం అనంతరం ప్రారంభమైన తొలి విద్యా కార్యక్రమానికి కేతపల్లి ప్రభుత్వ పాఠశాల వేదిక కావడం విశేషం. మిగిలిన మూడు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యాబోధన కొనసాగుతోంది.

# నెల రోజులుగా నిలిచిన మిషన్ భగీరథ తాగునీటి సరఫరా

## చందంపేట మండల ప్రజల అవస్థలు

### ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

### చందంపేట బీఆర్ఎస్ నాయకులు రామావత్ మోహన్ కృష్ణ



**చందంపేట జూలై 07(జనంసాక్షి)** చందంపేట మండలంలోని ఉమ్మడి పోలేపల్లి గ్రామపంచాయతీ పరిధితో పాటు చందంపేట మండలంలోని పలు గ్రామాల్లో గత నెల రోజులుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ మోహన్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.తాగునీరు ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు అయినప్పటికీ, నెల రోజులుగా సక్రమంగా నీటి సరఫరా లేక మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కొరత కారణంగా ప్రజల దైనందిన జీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు.గతంలో ఫ్లోరోసిస్ సమస్యతో తీవ్రంగా నష్టపోయిన నల్గొండ జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలు ప్రజల్లో ఆరోగ్యపరమైన ఆందోళనలను పెంచుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను అత్యవసర ప్రజా సమస్యగా పరిగణించి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చందంపేట మండలంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాపై తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని, సంబంధిత అధికారులు సమస్యను బాధ్యతగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమస్యను ఇప్పటికే మిషన్ భగీరథ ప్రధాన ఇంజినీరు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభావిత గ్రామాల్లో వెంటనే తాగునీటి సరఫరాను పునరుద్ధరించి, సమస్యకు గల సాంకేతిక, పరిపాలనా కారణాలను గుర్తించి భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజలకు నిరంతరాయంగా సురక్షితమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని రామావత్ మోహన్ కృష్ణ, అన్నారు అదేవిధంగా చందంపేట మండలంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా నిరంతరాయంగా తాగునీరు అందేలా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన ఈ సమస్యపై ఇకపై ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని ఆయన హెచ్చరించారు

# భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి కన్నుమూత

- పేదలకు వందల ఎకరాలు ఉచితంగా పంపిణీ చేసిన భూదాత
- గోదారి జలాల సాధనే లక్ష్యంగా పోరాడిన జలసాధకుడు
- బీబీనగర్ నిమ్స్ ఎయిమ్స్ కోసం ఆమరణ దీక్ష
- చివరి శ్వాస వరకు అలుపెరుగని పోరాటయోధుడు





**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 7 (జనంసాక్షి)** భువనగిరి మాజీ ఎమ్మెల్యే, గోదావరి జలాల సాధన లక్ష్యంగా పోరాడిన జలసాధకుడు, పేదల కోసం 300 ఎకరాలు ఉచితంగా పంపిణీ చేసిన భూదాత, బీబీనగర్ నిమ్స్ (ఎయిమ్స్) కోసం ఆమర దీక్ష చేపట్టిన పోరాటయోధుడు, కొమ్మిడి నరసింహారెడ్డి (83) చికిత్స పొందుతూ మంగళవారం నిమ్స్ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు. కొమ్మిడి నరసింహారెడ్డి 1943 మార్చి 10న స్వగ్రామమైన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కొమ్మిడి రామ చంద్రారెడ్డి-లక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. నరసింహారెడ్డి భార్య సుకన్యమ్మ ఇటీవల మృతి చెందగా ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొమ్మిడి నరసింహారెడ్డి నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించడంతో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతకుముందు 1962-70 రెండు సార్లు సర్పంచ్ గా, రెండుసార్లు భువనగిరి తాలూకా సమితి ప్రెసిడెంట్ గా పనిచేసినప్పటికీ నిరాడంబర జీవితాన్ని గడుపుతూ ఆర్టీసీ బస్సులో, తన సొంత స్కూటర్ మీద ప్రయాణం సాగించేవారు. కొమ్మిడి నరసింహారెడ్డి తనకు వారసత్వంగా వచ్చిన 300 ఎకరాల భూమిని అర్హులైన పేదల వారికి ఉచితంగా పంపిణీ చేయగా ఆయన వృద్ధాప్యంలో సొంత ఇల్లు కూడా లేకుండా గడిపారు. తెలంగాణ రాష్ట్రంలో భూ చట్టాలను తీవ్రంగా వ్యతిరేకించి వరవరరావు, గాదె ఇన్నయ్య అక్రమ అరెస్టులను ఖండించారు. కొమ్మిడి నరసింహారెడ్డి భువనగిరి, ఆలేరు నియోజకవర్గంలోని ప్రాంతాలకు గోదావరి నది జలాల సాధన కోసం గోదావరి జలాలను మూసీ నదిలోకి మళ్లించి వేలాది ఎకరాలకు సాగునీటిని తక్కువ ఖర్చుతో ఏ విధంగా అందించవచ్చు అని బ్లూ ప్రింట్ అందించి, మూసీ జలాలలోకి రసాయన వ్యర్థాలను, మానవ వ్యర్థాలను కలపవద్దని బీబీనగర్ నిమ్స్ (ఎయిమ్స్) ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష చేశారు. నిస్వార్థమైన ప్రజాసేవకుడైన కొమ్మిడి నరసింహారెడ్డి నేడు మన మధ్య లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు చేయవలసిన అవసరం ఉంది.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భువనగిరి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది తన జీవితాన్ని తన ఆస్తిని ప్రజా సేవ కోసం అంకితం చేసిన మహనీయుడని అన్నారు. నేడు ఆయన మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని, ఈ ప్రాంత ప్రజలకు తీరనిలోటు అని అన్నారు.



# సాంస్కృతిక సమర గీతం రుణోదయ నాగన్న

**కోదాడ,( జనం సాక్షి):**

సాంస్కృతిక సమర గీతం అరుణోదయ నాగన్న అని అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి ఉదయగిరి అన్నారు. మంగళవారం కోదాడ లాల్ బంగ్లాలోఏర్పాటుచేసిన సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అరుణోదయ నాగన్న ఖమ్మం జిల్లా తిరుమలయ పాలెం మండలం రాజారాం గ్రామంలో జన్మించాడని, విప్లవోద్యమాలకు ఆ గ్రామంలో అనేకమంది ప్రభావంతో విప్లవోద్యమ బాట పట్టాడని తెలియజేశారు. అమోఘమైన కంఠంతో అరుణోదయ ఆది నాయకులలో ఒకడిగా ఎదిగాడని, అనేక ఉద్యమాలలో తన ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచిన పాటగాడని తెలియజేశారు. పుట్టింది పేద కుటుంబంలో అయినా ఆస్తుల కోసం ఆశపడకుండా ఆశయాల కోసం పాటుపడిన నిస్వార్థ ప్రజా కళాకారుడని కొనియాడారు. తన జీవితంలో అనేక కష్ట నష్టాలు, ఇబ్బందులు, నిర్బంధాలు ఎదురైనా కలత చెందక కడవరకు కథనరంగంలో నిజమైన కమ్యూనిస్టుగా నిలిచాడని, కళకల కోసం కాదని కళ ప్రజల కోసమని నమ్మిన ఆచరణశీలి అని వివరించారు.తన మధుర కంఠం తో ఎన్నో పాటలకు ప్రాణం పోసాడని, అమరుల త్యాగాలను గానం చేసాడని అన్నారు.ఆయన మృతి ప్రజా సాంస్కృతిక రంగానికి తీరనిలోటు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు, వీరబాబు, విజయ్, నరసింహారావు, రవితేజ, సాలమ్మ, ఖాసిం, చోటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీత్లా పండుగ

**మేళ్ల చెరువు, జనం సాక్షి :**సీత్లా పండుగను సూర్యాపేట జిల్లా మేళ్ల చెరువు మండలంలోని హేమ్లాతండా, జగ్గుతండా, సాదు తండా, కప్పల కుంట, శివబాలాజీ నగర్, దుబ్బ తండాలలో మంగళవారం గిరిజనులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గిరిజన యువతులు, మహిళలు, యువకులు సీత్లా భవానికి నైవేద్యం సమర్పించేందుకు డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ గ్రామ పొలిమేరకు తరలివెళ్లారు. సీత్లా భవానికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో వచ్చే పెద్ద పుష్యాల కార్తె మొదటి వారంలో ఈ పండుగను నిర్వహిస్తారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని, తండావాసులు ఆరోగ్యంగా ఉండాలని, పశు సంపద అభివృద్ధి చెం దాలను గిరిజనులు సీత్లా భవానికి మొక్కుకున్నారు



# చండూరులో ఘనంగా వనమహోత్సవం..

**పెద్ద ఎత్తున మొక్కల పంపిణీ..**

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి..**

**మున్సిపల్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు**

**చండూరు, జూలై 7 (జనంసాక్షి)**
పర్యావరణ పరిరక్షణ మరియు పట్టణ పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలలో, ముఖ్య కూడళ్లలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మొక్కలు నాటారు. అనంతరం స్థానిక ప్రజలకు, కాలనీ వాసులకు పెద్ద ఎత్తున ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం హాజరై, ప్రజలకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడానికి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని, గాలిని అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారేంతవరకు క్రమం తప్పకుండా నీరు పోసి, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఇందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ హరిత మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ జి. రాములు, సీనియర్ అసిస్టెంట్ ఏ. సాయిభారద్వాజ్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు బంటు సందీప్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల నియంత్రించాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డీఆర్ఓ డి.ప్రేమ్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంటు సందీప్ మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు. స్టేషనరీ పేరుతో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఐఐటీ, జేఈఈ మెయిన్, నీట్ కోర్సుల పేరుతో వేలాది రూపాయలను వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నారని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజు కట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి అధిక ఫీజులు వసూలు చేస్తున్న, నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ విక్రయిస్తున్న విద్యాసంస్థలపై తగు చర్యలు తీసుకోని, అధిక ఫీజులను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చామకూరి మహేందర్, లావూరి వాసు, బాదే అంజి, ఎలబోయిన వంశీ, వి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ బస్సులు నడిచే దారిలో కూరగాయల సంతనా..!

**○సంత పరిసరాల్లో అసాంఘిక శక్తులు పొంచి ఉండే ప్రమాదం.. ○విద్యార్థుల తల్లిదండ్రుల్లో అభద్రతా భావం - అసాంఘిక శక్తుల భయం.. ○విద్యార్థుల భద్రతకు ముప్పు.! ○సంత మార్గంలో దొంగల భయం.. ○భయభ్రాంతులకు గురవుతున్న బ్యాంకు ఖాతాదారులు.. ○వసతులు లేక మహిళా వ్యాపారులకు తప్పని తిప్పలు ○తక్షణమే సంతను వేరే చోటుకి మార్చాలని విద్యార్థులు, ప్రజలు డిమాండ్..**



**చండూరు, జూలై 7 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో నిత్యం పాఠశాల బస్సులు, విద్యార్థులు తిరిగే ప్రధాన మార్గంలో కూరగాయల సంతను ఏర్పాటు చేయడం వల్ల స్థానికులు, విద్యార్థులు,మహిళా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది మంది విద్యార్థులు, మహిళా ఉపాధ్యా యులు నడుచుకుంటూ.. వెళ్లే ఈ రహదారి, సంత కారణంగా తీవ్ర రద్దీగా మారి ట్రాఫిక్ జామ్‌లతో నరక ప్రాయంగా మారుతోంది. ఈ సంతలో కూరగాయలు అమ్ముకునే మహిళా వ్యాపారులకు కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. ముఖ్యంగా అక్కడ 'సౌలబ్ కాంప్లెక్స్' (పబ్లిక్ టాయిలెట్స్) సదుపాయం లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు వ్యాపారాలు చేసుకునే మహిళలకు ఇది పెద్ద సమస్యగా మారింది. పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులు ఈ రద్దీ మార్గం గుండా వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. సంత పరిసరాల్లో అసాంఘిక శక్తులు పొంచి ఉండి, విద్యార్థినులను వేధిస్తారే మోనని వారి తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. అంతేకాకుండా, జనం ఎక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు పడే ప్రమాదం కూడా ఉందని, బ్యాంకు ఖాతాదారులు, విద్యార్థుల భద్రతపై విద్యాసంస్థల నిర్వాహకులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం దొరకాలంటే, ప్రస్తుతమున్న కూరగాయల సంతను తక్షణమే వేరే అనువైన, విశాలమైన చోటుకి మార్చాలని విద్యా ర్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్వాహకులు, బ్యాంకు ఖాతాదారులు, ప్రజలు మున్సిపల్ అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**



ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూర్యాపేట మున్సిపాలిటీ 25వ వార్డు కౌన్సిలర్ కోడి శిరీష శివ అన్నారు. మంగళవారం ఆ వార్డులో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో కంటి సంబంధిత సమస్యలు చిన్నవారి నుంచి పెద్దవారి వరకు ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన ఇబ్బందులను నివారించవచ్చని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా చేస్తారని అన్నారు. ప్రజలు ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర శబరి, సాయి, శివరాజు బోయిన సాయి, కోడి రాజేష్, నాగరాజు, వెన్నెల, రమణ, గౌతమ్, వెంకన్న, వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సిబ్బంది జనార్ధన చారి, సిహెచ్ శంకర్, నిస్సి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సర్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం

**నేరేడుచర్ల ( జనంసాక్షి):**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి ,అధ్యక్షతన హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, బిఎల్వోలు వార్డు అధికారులు, మెప్మా సిబ్బందితో మున్సిపాలిటీ కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ, సర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్హులైన ఓటరికి అవసరమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించి, ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించాలని బిఎల్వోలకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవసరమైన అవగాహన కల్పిస్తూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, తహసీల్దార్ సురగి సైదులు,వార్డు అధికారులు, బిఎల్ వో తదితరులు పాల్గొన్నారు.



## గుర్రంపోడులో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**మాదిగ హక్కుల సాధనకు పునరంకితమవుదామని పిలుపు**

**గుర్రంపోడు: జులై 07 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో మంగళవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తో పాటు, సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ గుర్రంపోడు మండల అధ్యక్షులు కొమ్ము రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండాను కొమ్ము రమేష్ ఆవిష్కరించారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ×కొమ్ము రమేష్× మరియు పలువురు నాయకులు మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ గత మూడు దశాబ్దాలుగా చేసిన పోరాటాలు అమోఘమైనవని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎమ్మార్పీఎస్ మండల ఉప అధ్యక్షులు రేపాక నరసింహ, సీనియర్ నాయకులు మారపాక గిరి, దున ఈదయ, మేడి సైదులు, మేడి వెంకన్న, రేపాక లక్ష్మీపతి, రేపాక సాయిలు, మేడి లాలు, ఆడెపు ఎల్లయ్య, మారపాక లింగయ్య, పోలేని మనోజ్ కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**కనగల్లు, జులై 7(జనం సాక్షి)**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 33వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తిరిగి శ్రీశైల మాదిగ, కందుల మోహన్ మాదిగ మల్లెపల్లి నరసింహ మాదిగ, దుబ్బా సత్యనారాయణ మాదిగ, దుబ్బా దేవేందర్, కొండా నరేందర్ నరసింహ, దుబ్బా వెంకటేశ్వర్లు, దుబ్బా గోపాల్, పెరిక శ్రీను, దుబ్బా సుధాకర్, ఆదిమల్ల సైదులు, దుబ్బా సైదులు, కంబాల శివ లీల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**హాలియా జనంసాక్షి. జూలై 7**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక ఉద్యమాల వీరుడు మందా కృష్ణ మాదిగ 61 లో పుట్టినరోజు వేడుకలను అనుముల మండలం లోని నాయుడు పాలెం గ్రామం లో మంగళవారం నాడు సాయంత్రం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా నాయకులు మందా సైదులు రావు గౌతమ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, బిస్కెట్లు ఉచితంగా పంపిణీ చేశారు.అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమం కోసం వారి హక్కులను సాధించేందుకు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు,నిరంతరం కృషి చేస్తున్న నిజాయితీ గల నిఖార్సయిన మానవతావాది మందా కృష్ణ మాదిగ అని ఆయన అన్నారు.ఇఃకా ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలీసు అధికారి యడవెల్లి సోమశంకర్, మాజీ సర్పంచ్ కేతావత్ కిరణ్, నాగిళ్ల తానీషా, మందా లక్ష్మీ,చెనగళ్ల చినమారమ్మ, యడవెల్లి దేవిక తదితరులు పాల్గొన్నారు. మందా సైదులు రావు గౌతమ్. మాదిగ ఉద్యోగుల సమాఖ్య నల్లగొండ జిల్లా నాయకులు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**వలిగొండ, జూలై 7 (జనంసాక్షి)**

మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బ దానయ్య మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో మందకృష్ణ మాదిగ ప్రజా పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణతో పాటు అన్ని వర్గాలకు కూడా హక్కులు సాధించిన ఘనత మహాజన నేత మందకృష్ణ అని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ ,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ,బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి ,సలిగంజి బిక్షపతి ,తదితరులు పాల్గొన్నారు.



## మన్నె సంజీవరావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బీబీనగర్ (జనంసాక్షి):**

మండలంలోని జియాపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మన్నె సంజీవరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో మంగళవారం మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్, టిడిపి రాష్ట్ర నాయకులు తీగల కృష్ణారెడ్డి ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే కార్యకర్త లకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని టిడిపికి తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేలా సమిష్టిగా కృషి చేద్దామని, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండాలని అన్నారు. కృష్ణారెడ్డి మండలానికి వచ్చిన సందర్భంగా టిడిపి నాయకులు ఆయనను సన్మానించారు. అనంతరం నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల పరిస్థితులు టిడిపి పార్టీలోని కార్యకర్తల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు అంజి రెడ్డి , జంగారెడ్డి,, జొన్నవాడ భాస్కర్ రెడ్డి, నర్సింహా, మహేష్, వీరేష్, లక్ష్మీపతి, రాజు, లక్ష్మయ్య, బాలయ్య,సైదులు, రమేష్, అనంతరెడ్డి, వెంకటేష్, పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలి: జెర్రిపోతుల ధనంజయ

**చండూరు జూలై 7 (జనంసాక్షి)**

బంగారిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారం సిపిఎం చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో చండూరు మండల పరిధిలోని బంగారిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సమగ్రంగా పరిశీలించి, విద్యార్థులు,ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పాఠశాలలో మరుగుదొడ్లు ఉన్న నిరుపయోగంగా ఉన్నాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తామని ప్రధానోపాధ్యాయులు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో మన ఊరు- మనబడి స్కీం కింద మంజూరైన డైనింగ్ వాల్ నిర్మాణంకు సరిపడ నిధులు లేనందున నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయావని, డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయించి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 93 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ పాఠశాలకు మ్యాథమెటిక్స్ టీచర్ లేనందునడిప్యూటేషన్ పై వస్తున్నరని, ప్రభుత్వం వెంటనే మ్యాథమెటిక్స్ పర్మినెంట్ టీచర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తునపోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులుఈరటి వెంకటయ్య, స్వామి, యాదయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ కంటి హాస్పిటల్, సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చండూరు మున్సిపాలిటీలో 'సర్' ప్రక్రియ అస్తవ్యస్తం

**చండూరు జూలై 7 (జనంసాక్షి)**

చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంస్కరణల కోసం చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్) ప్రక్రియ క్షేత్రస్థాయిలో తీవ్ర సవాళ్లు, లోపాలతో సాగుతోంది. నిబంధనల ప్రకారం ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్వో) ఓటరు ఇంటికి మూడుసార్లు వెళ్లి ఫారాలు అందజేసి, వివరాలు సేకరించాల్సి ఉండగా.. ఇక్కడ మాత్రం ఇందుకు పూర్తి భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**ఆఫీసుల నుంచే హుకుం..**

బీఎల్వోలు నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లకుండా, కార్యాలయాల్లోనే కూర్చుని ఓటర్లకు ఫోన్లు చేస్తూ.. హుకుం జారీ చేస్తున్నారు.మేం పంచాయతీ/మున్సిపల్ ఆఫీసులో ఉన్నాం.. ఇక్కడికే వచ్చి మీ ఫారాలు తీసుకెళ్లండి.. వివరాలు నింపి ఇచ్చి వెళ్లండి అంటూ.. బీఎల్వోలు ఓటర్లపై ఒత్తిడి తెస్తున్నారు. ఒకవేళ నిర్ణీత సమయానికి రాకపోతే ఓట్లు తొలగిస్తామంటూ..హెచ్చరిస్తుండడంతో, ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో తమ పనులన్నీ మానుకొని ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.అధికారులు చండూరులో దాదాపు 91 శాతానికి పైగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని కాగితాల్లో చూపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం చాలామందికి ఫారాలు అందలేదనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం మూడు రోజుల క్రితమే ఫారాల పంపిణీ పూర్తి కావాల్సి ఉన్నా, బీఎల్వోల నిర్లక్ష్యం వల్ల ఇంకా అనేక వార్డుల్లో పంపిణీ పెండింగ్‌లోనే ఉంది. ఫారాలను నింపి వాటిని ఆన్‌లైన్ (డిజిటలైజేషన్) చేసే ప్రక్రియ కూడా నత్తనడకన సాగుతోంది.పట్టణ ప్రాంతాల్లో అద్దెకు ఉంటున్న ఓటర్ల ఆచూకీ కనుగొనడం బీఎల్వోలకు కత్తిమీద సాములా మారింది. దీనికి తోడు, బీఎల్వోలు నేరుగా ఫారాలను ఓటర్ల చేతికి ఇచ్చి,మీరే పూర్తి చేసుకోండి అని చెప్పి వెళ్ళిపోతుండటంతో సామాన్య ఓటర్లు తీవ్ర తికమకపడుతున్నారు. ఫారాల్లో ఏ వివరాలు ఎక్కడ రాయాలో తెలియక, సరైన గైడెన్స్ లేక ఫారాల భర్తీ ప్రక్రియ పూర్తిగా గందరగోళంలో పడింది.

**ఉన్నతాధికారుల ఆదేశాలు:**

హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలి ఈ పరిస్థితులపై స్పందించిన ఉన్నతాధికారులు (సీఈఓ సుదర్శన్ రెడ్డి) కలెక్టర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో కీలక ఆదేశాలు జారీ చేశారు.ఓటర్ల సహాయం కోసం అవసరమైన అన్ని చోట్లా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలి.పూర్తి చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారంలో ఓటరు సంతకంతో పాటు బీఎల్వో సంతకం, ఓటరు ఫోటో ఖచ్చితంగా ఉండేలా సరిచూసుకోవాలి.ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల పేర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో కాకుండా, అందరి పేర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా ఓటర్ల జాబితా హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియ చేపట్టాలి. ఓటర్లకు తికమక లేకుండా ఫారాలు నింపేందుకు స్థానికంగా ఉండే వాలంటీర్లను గుర్తించి, వారి ద్వారా సహాయం అందించాలి.ఈ ప్రక్రియను ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలని, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు స్పష్టం చేశారు.

**ప్రజలకు పారదర్శకత... అధికారులకు బద్ధకం?**




- ఇంటింటికీ వెళ్లడం లేదు.. ఆఫీసులకే రమ్మంటున్నారు.!
- సర్' ఫారాల పంపిణీలో నిబంధనల బేఖాతరు.. క్షేత్రస్థాయిలో ఓటర్ల తిప్పలు..
- క్షేత్రస్థాయిలో చాలామందికి అందని ఎన్యూమరేషన్ ఫారాలు..
- రాకపోతే ఓటు తీసేస్తామంటూ బీఎల్వోల బెదిరింపు ధోరణి..
- తీవ్ర గందరగోళంలో ఓటర్లు..

# తనని కులం పేరుతో దుర్భాషలాడిన వ్యక్తి పై చర్య తీసుకోవాలి

## పెనుబల్లి సర్పంచ్ బాణోత్ పాప



**పెనుబల్లి, జులై 7(జనం సాక్షి )**
తనని కులం పేరుతో దుర్భాషలాడిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని పెనుబల్లి సర్పంచ్ బాణోత్ పాప విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. పెనుబల్లిలో మంగళవారంజరిగిన విలేకరుల సమావేశంలో మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి సర్పంచ్ పాప మాట్లాడుతూ పెనుబల్లికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు గత కొన్ని నెలలుగా తనని తరచూ దుర్భాషలాడుతు అవమానపరుస్తున్నాడనితెలిపారు.సోమవారం తన పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణం సందర్భంలో అక్కడికి వెళ్ళగా కాంగ్రెస్ నాయకుడు అక్కడికి వచ్చి తనను అకారణంగా కులం పేరుతో దూషించి అక్కడ నుండి వెళ్లినాడని ఆమె ఆరోపించారు. తన భర్త ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడంవల్ల తనను మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని గ్రామనీలో తిరగడాన్ని సహించలేని నాయకుడు తన భర్తను ఉద్యోగం నుంచి తొలగించేలా చేస్తానని, పలుమార్లు తనని అసభ్యకరంగా దూషించినప్పటికీ గ్రామపెద్దల సూచన లతో, సహనంతో పట్టించు కోకపోవడం వల్ల తనపై పదేపదే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయనీ లో గెలుపోటములు సహజమని ప్రతిపక్ష పార్టీల్లో గెలిచిన సర్పంచుల పై అధికార పార్టీ నాయకుల పెత్తనంతో గ్రామాల్లో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ఇటువంటి వ్యక్తులను గౌరవ శాసనసభ్యులు గుర్తించి వారికి తగిన విధంగా హితబోధ చేయాలని మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి బి ఆర్ఎస్ నాయకులు చెక్కిలాల మోహన్ రావు, రామచంద్రరావు బంజర్ సర్పంచ్ గుగులోతు హైమావతి, పెనుబల్లి ఉప సర్పంచ్ చీపి కృష్ణ, మాజీ సర్పంచ్ తావునాయక్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## జాయింట్ రిజిస్ట్రార్ గట్టు గంగాధర్



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఆరోగ్యమే మహాభాగ్యం అని ఖమ్మం జాయింట్ రిజిస్ట్రార్ గట్టు గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలో గల ది సిట్ జన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బ్యాంకు ఆవరణ లో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సహకార వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ది సిట్ జన్ బ్యాంకు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో అభినంద నీయం అని తెలిపారు. నేటి సమాజంలో నిరంతరం పేదలకు వైద్య ఆరోగ్యం అందుబాటులో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఇలాంటి వైద్య ఆరోగ్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో చేయూత ఇచ్చినట్లు అవుతుంది అని తెలిపారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ గంగవరపు ఉషశ్రీ మాట్లాడుతూ భవిష్యత్తులో సిట్ జన్ బ్యాంకు ఆధ్వర్యంలో అనేక మందికి వైద్య ఆరోగ్య శిబిరాల ద్వారా ఎక్కువ మందికి వైద్య సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ప్రముఖ సీనియర్ వైద్యులు డిఎస్ ఎల్ ఆనంద్ మాట్లాడుతూ మాకు సొసైటీ రీజనల్ మేనేజర్ గంగవరపు సాయిబాబు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మీరు తప్పకుండా రావాలని కోరడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడంతో పాటు రాయితీపై మందులు అందజేయడం గొప్ప మనసున్న మనిషి సాయిబాబు అని కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా బ్యాంకు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తాము పాలు పంచుకోవడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. అనంతరం అతిధులను ఘనంగా సన్మానించారు. ఈ వైద్య శిబిరం సుమారు 150 మంది రోగులు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఇంకా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు వేముల రాజశేఖర్, సామాల అమర్ నాథ్, సొసైటీ రీజనల్ మేనేజర్ గంగవరపు సాయిబాబు. సొసైటీ బ్రాంచ్ మేనేజర్ కొత్తా సైదేశ్వరరావు, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్

బీబీనగర్ (జనంసాక్షి):
మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన బుక్కి మైసయ్య, మేకల పద్మ, మేకల కల్పనలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ సహకారంతో చెక్కులు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు తోరుపునూరి రవి గౌడ్, పొట్ట మంగమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమారస్వామి, నాయకులు పొట్టోళ్ళ అశోక్, న్యాలపట్ల పాండు, పబ్బతి రవి, రక్తని మల్లేష్, కోర్ని పాండు, బుయ్య సంతోష్, బొల్లోజు నరేంద్ర చారి, అంబటి నగేష్, మేకల కృష్ణ, రక్తని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సిత్ల భవానీ పండుగ వేడుకలు

**గుండాల, జూలై 7(జనంసాక్షి);**
గుండాల మండల పరిధిలోని గుండాల తండా ,రోల్లగడ్డ తండా లో బంజారాల ఆరాధ్య దేవుడు సీత్ల భవాని పూజలు ఘనంగా నిర్వహించారు. వాతావరణం అనుకూలంగా ఉంటూ మంచి వర్షాలను అందించి పంటలు పండి కుటుంబాలు ఆయురారోగ్యాలతో సంతోషాలతో జీవించాలని పూజించే వారి ఆరాధ్య దైవం సిత్ల భవాని పూజలను మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుకున్నారు అందులో భాగంగా గుండాల తండా,రోళ్ళగడ్డ తండా,నర్సాపురం తండాలో కూడా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గుండాల తండా దొర, పటేల్ వాంకుడోత్ తారాచంద్, లూనా వత్ .నరసింహ ఈ యొక్క దేవుడి పూజలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు నునావత్ మంగీలాల్, వాంకుడోత్ బికోజి,రోళ్ళగడ్డ తండా సర్పంచ్ భూక్యా మంగమ్మ,భుక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీసుకోవాలి

## ఏటిఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కురసం అంజయ్య

## అమ్మ ట్రూత్ సొసైటీ చైర్మన్ బానోతు రమేష్

**కామేపల్లి,జులై 7 (జనంసాక్షి):**
కామేపల్లి మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ బండిపాడు పాఠశాల గత కొన్ని సంవత్సరాలుగా మూతపడడంతో స్థానిక రుక్కి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ రమాదేవి మండల విద్యాశాఖ అధికారి జి. వెంకట్ ల ప్రోత్సాహంతో తిరిగి తీర్చుకోగా బండిపాడు గ్రామానికి చెందిన ఏటీ ఏఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తను చదివిన పాఠశాల కావడంతో పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు నోట్ బుక్కులు పంపిణీ చేశారు అలాగే అమ్మ ట్రూత్ సొసైటీ చైర్మన్ బానోతు రమేష్ విద్యార్థులకు పలకలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు రమాదేవి రవి నాయక్ ప్రధాన ఉపాధ్యాయుడు పి రాములు. ఉపాధ్యాయులు మేకల మల్లికార్జున్. నల్లమోతు శ్రీనివాసరావు స్థానిక వార్డు మెంబర్లు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# చేనేత కార్మిక పారిశ్రామిక సహకార సంఘ బలోపేతానికి కృషి



**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి సభ్యులందరినీ కలుపుకొని కృషి చేస్తానని చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గండూరి రమేష్ అన్నారు.ఇటీవల జరిగిన సూర్యాపేట చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు మంగళవారం సంఘ కార్యాలయంలో సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గండూరి రమేష్, ఉపాధ్యక్షులుగా చిలివేరు నరసింహారావు, కార్యదర్శిగా భీమనపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ముషం హరిప్రసాద్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి షేక్ బాజీ తెలిపారు.అనంతరం డైరెక్టర్ల సమక్షంలో నూతన అధ్యక్షుడిగా గండూరి రమేష్ బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు, డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు ముషం యాదమ్మ, విడం నీరజ, పెద్ది శ్రీనివాస్, యాలగందుల లక్ష్మయ్య, యాలగందుల సాయి నేత, సంఘ నాయకులు కడారి బిక్షం, బాల్నే మల్లయ్య, యాలగందుల సుదర్శన్, దూలం నగేష్, ఎస్.రాములు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆహార భద్రతా చట్టానికి ప్రతిపాదించిన సవరణను ఉపసంహరించాలి

### వ్యకాస జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య



**రామన్నపేట, జూలై 7 (జనంసాక్షి):** జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కు ప్రతిపాదించిన సవరణను ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మంగళవారం పట్టణ కేంద్రంలోని స్థానిక శుభాష్ సెంటర్ లో సిపిఎం-వ్యకాస ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సవరణ ద్వారా అంత్యోదయ అన్న యోజన (ఏఏవై ) కింద ప్రస్తుతం అమలులో ఉన్న కుటుంబ ప్రాతిపదిక అర్హత విధానాన్ని తొలగించి, వ్యక్తి ప్రాతిపదిక అర్హత విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఒక్కో వ్యక్తికి 7 కిలోల ఆహార ధాన్యం ఇస్తామని చెప్పినా, పెద్ద కుటుంబాలకు దీనివల్ల ఎలాంటి అదనపు ప్రయోజనం ఉండదు. ఎందుకంటే వారి మొత్తం కోటా ఇప్పటికీ నెలకు 35 కిలోలకే పరిమితం అవుతుంది. అదే సమయంలో, చిన్న కుటుంబాలు ప్రస్తుతం పొందుతున్న 35 కిలోల పూర్తి హక్కును కోల్పోతాయని, దీంతో సమాజంలోని అత్యంత పేద, బలహీన వర్గాలపై ఈ సవరణ తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధ దంపతులు, వితంతువులు, దివ్యాంగులు, గిరిజన కుటుంబాలు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, రోజువారీ కూలీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, చిన్న కుటుంబాలు వంటి వర్గాలు కుటుంబ పరిమాణంతో సంబంధం లేకుండా దీనిపై ఆధార పడుతున్నాయి. ఈ సవరణ వారి ఆహార భద్రతను దెబ్బతిస్తుందని అన్నారు. ముఖ్యంగా కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి, సగటు కుటుంబ పరిమాణాన్ని తగ్గించిన దక్షిణాది రాష్ట్రాలు ఈ సవరణ వల్ల నష్టపోతాయి. ఎన్నో సంవత్సరాలుగా, 2011 జనగణన ఆధారంగా ఉన్న ఎన్.ఎఫ్.ఎస్.ఏ లబ్ధిదారుల జాబితాను నవీకరించాలని విస్తృతంగా డిమాండ్ వస్తోంది. పాత జాబితాల కారణంగా లక్షలాది అర్హులైన ప్రజలు ఇప్పటికీ ఈ చట్టం ప్రయోజనాలకు దూరంగా ఉన్నారు. ప్రస్తుత జనాభా ఆధారంగా లబ్ధిదారుల జాబితాను నవీకరించి, చట్టం పరిధిని విస్తరించాల్సిన బదులు, మోదీ ప్రభుత్వం అత్యంత పేద ప్రజల ఆహార హక్కులను తగ్గించే ఈ సవరణను తీసుకురావడం విచారకరం అని అన్నారు.

ప్రతిపాదిత సవరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని

లేనిపక్షంలో పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్ గొరిగెసోములు, బావండ్లపల్లి బాలరాజు,తొలుపునూరి శ్రీనివాస్, వ్యకాస మండల అధ్యక్షుడు మేడి ముకుంద,డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, నాయకులు నాగటి లక్ష్మణ్, గునుగుంట్ల సత్యనారాయణ, తరిగోప్పుల వెంకట్ రెడ్డి, తుర్కపల్లి నరేష్, గట్టు సుందర్, ఆకిటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత..

## ఉచిత వైద్య శిబిరంతో ఆదర్శంగా యరుగండ్లపల్లి సర్పంచ్

○కామినేని ఆసుపత్రి వైద్యుల సహకారంతో వందలాది మందికి ఉచిత వైద్య సేవలు ?

○ప్రజల ప్రశంసలు అందుకున్న సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్

**మర్రిగూడ, జూలై 7 (జనంసాక్షి)**

ప్రజల ఆరోగ్యమే గ్రామాభివృద్ధికి పునాది అనే సంకల్పంతో యరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కామినేని ఆసుపత్రి వైద్యుల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందించారు. గ్రామంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం పొందలేకపోతున్న పరిస్థితిని గుర్తించిన సర్పంచ్ సంతోష్ యాదవ్, గ్రామానికే వైద్య సేవలను తీసుకువచ్చేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో వందలాది మంది గ్రామస్తులు పాల్గొని రక్తపోటు, మధుమేహం, కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, వైద్యులు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందించారు. శిబిరం నిర్వహణలో సర్పంచ్ స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి ఏర్పాటును సమన్వయం చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య, విద్యా, మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి స్పందిస్తున్న సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్‌ను అభినందించారు. పదవిలోకి రాకముందు నుంచే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అప్రమత్తంగా ఉండాలి

## కాంగ్రెస్ మండల నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి



**తిరుమలాయపాలెం జూలై 7 (జనంసాక్షి)**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మండల ప్రజలు ఆరోగ్య విషయాలపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వర్షాల వల్ల దోమలు వేగంగా వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకర జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే కుటుంబాలను రక్షించుకోగలరని ఒక మంచి సందేశాన్ని ఇచ్చారు.

అధికారులు, ప్రజల భాగస్వామ్యంతోనే ఆరోగ్య సమాజంవైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలోనూ బ్లీచింగ్ పౌడర్ చల్లడం, యాంటీ లార్వా ఆపరేషన్లు చేయడం మరియు క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించడం అత్యంత అవసరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని కోరారు.

ప్రజలు సురక్షిత జీవనానికి సూచించిన ముఖ్య సందేశాలు:

దోమల నివారణ: ఇళ్ల పరిసరాల్లో, పాత టైర్లు, కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

సురక్షిత తాగునీరు: వర్షాకాలంలో కలుషిత నీటి వల్ల వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువ కాబట్టి, నీటిని కాచి చల్లార్చి తాగాలి.

స్వీయ వైద్యం వద్దు:

జ్వరం, ఒంటినొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ వైద్యులను సంప్రదించాలి."

ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సూక్తిని గుర్తు చేస్తూ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కట్కూరి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## మాదిగ దండోరా ఉద్యమం మాదిగల ఆత్మ గౌరవాన్ని పెంచింది

### అమరుల త్యాగఫలమే వర్గీకరణ ఫలాలు:చింతాబాబు మాదిగ



**కోదాడ,( జనం సాక్షి):** మాదిగ దండోరా ఉద్యమం మాదిగల యొక్క ఆత్మగౌరవాన్ని పెంచిందని ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతాబాబు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడుమేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా యువసేన అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ హరిజనవాడలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతాబాబు మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మొదలైన దండోరా ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధనకై అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది అమరు లయ్యారని, వారి త్యాగఫలమే నేడు వర్గీకరణ ఫలాలను అందుకోవడం అని గుర్తుచేశారు. సమాజంలో మాదిగల పట్ల ప్రభుత్వాలు తీసుకునే ప్రజావ్యతిరేక నిర్ణయా లను ఎండగట్టడంలో ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఆరోగ్యశ్రీ సమస్యలపై, దళితులపై దాడులు, దళిత మహిళలపై అత్యా చారాలు జరిగినప్పుడు ప్రశ్నించి, తిరగబడిన ఏకైక ఉద్యమం మాదిగ దండోరా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చండూరులో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**చండూరు, జూలై 07 (జనంసాక్షి)**

మున్సిపాలిటీ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం చెక్కులను ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, తహసీల్దార్ రమాకాంత్ శర్మ హాజరై, లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు 'కల్యాణలక్ష్మి' పథకం కొండంత అండగా నిలుస్తోందని కొనియాడారు. లబ్ధిదారులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే డిప్యూటీ తహసీల్దార్ సరిత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రసన్న, మురళీకృష్ణ, మణికాంత్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆశా డేలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

**○వర్షాకాల వ్యాధుల నివారణపై అప్రమత్తంగా ఉండాలి**

**○చంద్రుగొండ ఆసుపత్రిలో రెండో వైద్యుడు నియామకం : డా. తుఖారం రాథోడ్**

**చంద్రుగొండ, జూలై 7 (జనంసాక్షి):** ఆశా డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. తుఖారం రాథోడ్ మంగళవారం చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రి సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్యులు, సిబ్బందితో సమావేశమై వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాల నివారణకు ముందస్తు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణీలు పోషకాహారం తీసుకోవాల్సిన అవసరం, శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (ఎన్‌డీడీ), జూలై 20న నిర్వహించే మాప్-అప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. యాంటీ లార్వా సర్వేలు, డ్రై డే కార్యక్రమాలు, రోగ నిరోధక టీకాలు, అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కోసం మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ప్లాంట్ నీటి కంటే మిషన్ భగీరథ నీరే ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. ఆసుపత్రికి త్వరలోనే రెండో వైద్యుడిని నియమించే చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గ్రామాల్లో ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు వర్షాకాల వ్యాధుల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని, దోమల నివారణకు దోమతెరలు వినియోగించడంతో పాటు సాయంత్రం వేళల్లో కిటికీలు, తలుపులు మూసివేసేలా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. రాము, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. హరికృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ రాంప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ ఎస్. పూర్ణారావు, హెల్త్ విజిటర్ బుజ్జమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.







# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలి..

**ఖమ్మం, ఖమ్మం కార్పొరేషన్, జూలై 7 ( జనంసాక్షి )**

ఈరోజు ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది . ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై విక్రమ్ , ఉపేందర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురులు ధరలు తగ్గుతున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో ఇంధన ధరలను పెంచి వాహనరంగంపై సామాన్య ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు . కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు బిజెపి ప్రభుత్వం ఇలా ప్రజల జేబులు ఖాళీ చేస్తుందని విమర్శించారు కేంద్ర ప్రభుత్వము మొన్నటికి మొన్న ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్ పై 3 రూపాయలు డీజిల్ పై 3 రూపాలు పెంచింది , అట్లాగే రెండు రోజుల క్రితం 90 పైసలు డీజిల్ ,పెట్రోల్ పెంచింది గ్యాస్ ధరను రూపాయి చేసింది , ఈరోజు పెట్రోల్ పై 80 పైసలు , డీజిల్ పై 80 పైసలు మళ్లీ నాలుగు రోజుల వ్యవధిలోనే పెంచింది అని ఆరోపించారు ఇలా 4 రూపాయలు పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచడం మూలంగా ఈరోజు రవాణా రంగం ఆటో, ట్రాలీ , క్యాబ్ , డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు, కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులు ఆదాని అంబానీ కొరకు 4 లేబర్ కోడ్స్ ను అమలు చేసిందని , కార్మికుల పొట్ట కొడుతుందని విమర్శించారు వెంటనే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు . ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు వల్ల వందమంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు కారు ట్రావెల్స్ , ఆటో, ట్రాక్టర్ , లారీ వాహనాలకు గిరాకి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అని ఈ తరుణంలో ములిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు చందనంగా ధరలు పెంచడం తయారైందని ఈ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు . పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని , ఈ సందర్భంగా వారు ,కేంద్ర ప్రభుత్వాల ను డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా కోశాధికారి ధరావత్ రాందాస్ జిల్లా కమిటీ సభ్యులు గంగుల నరసయ్య, బీమా, ఉపేందర్, రవి, గాని, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాజారావు, నవీన్, పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలి

## జెర్రిపోతుల ధనంజయ

**చండూరు జూలై 7 (జనంసాక్షి)**

బంగారిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారం సిపిఎం చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో చండూరు మండల పరిధిలోని బంగారిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సమగ్రంగా పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పాఠశాలలో మరుగుదొడ్లు ఉన్న నిరుపయోగంగా ఉన్నాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తామని ప్రధానోపాధ్యాయులు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో మన ఊరు– మనబడి స్కీం కింద మంజూరైన డైనింగ్ వాల్ నిర్మాణంకు సరిపడ నిధులు లేనందున నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయావని, డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయించి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 93 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ పాఠశాలకు మ్యాథమెటిక్స్ టీచర్ లేనందునడిప్యూటేషన్ పై వస్తున్నరని, ప్రభుత్వం వెంటనే మ్యాథమెటిక్స్ పర్మినెంట్ టీచర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తునపోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులుఈరటి వెంకటయ్య, స్వామి, యాదయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సేవా భారతి అధ్యక్షులుగా డా. మారుతి బాబు

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 7 ( జనం సాక్షి )**



సేవా భావంతో సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న సేవా భారతి సంస్థ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ప్రముఖ వైద్యులు, సామాజిక సేవకులు డా. మారుతి బాబు ని నియమించింది.డా. మారుతి బాబు వైద్య రంగంతో పాటు వివిధ సామాజిక, సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారు. వారి సేవా తపన, నాయకత్వ లక్షణాలు మరియు సమాజ పట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించి సేవా భారతి ఈ బాధ్యతలను అప్పగించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.డా. మారుతి బాబు మాట్లాడుతూ, సేవా భారతి ఆశయాలకు అనుగుణంగా పేదలు, నిరాశ్రయులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు మరియు అవసరమైన వర్గాలకు మరింత విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సేవే పరమో ధర్మః అనే భావనతో ప్రతి కార్యకర్త సమాజ సేవలో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.సేవా భారతి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, విద్యా సహాయం, విపత్తు సహాయక చర్యలు, స్వావలంబన కార్యక్రమాలు మరియు సేవా భారతిఇతర సేవా కార్యక్రమాలను అందరి సహకారంతో జిల్లా స్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

# ఓటర్ సవరణ వేగవంతం

**ఆళ్లపల్లి జూన్ 7(జనంసాక్షి)**

మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో ఎస్ ఐ ఆర్ ఓటర్ సవరణ కార్యక్రమం.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ కొమరం విజయ మాట్లాడుతూ మీ ఓటు పోతుందని ఎవరు ఆందోళన చెందనవసరం లేదని అర్హత ఉన్న వారందరు ఆధార్ కార్డు,ఓటర్ ఐడి కార్డు గత 2002 సంవత్సరంలో ఓటు వేసిన మీ తల్లిదండ్రుల ఐడి నెంబరు తో మీకు కొత్తగా ఓటర్ ఐడి కార్డు వస్తుందని తెలిపారు కొత్తగా పెళ్లయిన వారు వారి తల్లిదండ్రులు వారి గ్రామంలో 2002 సంవత్సరంలో ఓటు వేసి ఉంటారని వారి ఐడి ద్వారా మీకు కొత్త ఓటర్ ఐడి కార్డు వస్తుందని ఆందోళన చందనవసరం లేదని అన్నారు18 నిండిన ఉంటే ఎస్ ఐ ఆర్ వోటర్ సవరణద్వారా అప్లికేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో.ఎస్.కె పర్వీన్,ఎస్ ఎల్ వి సరిత,కోటమ్మ,తదితరులు పాల్గొన్నారు.





# యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ సాదించిన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థిని బి.రిషిత

**ఖమ్మం, (జనంసాక్షి) :**

స్థానిక శ్రీనగర్‌కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థిని బొడ్డు రిషిత తండ్రి. నరసింహరావు క్లాసికల్ నైట్ భరతనాట్యం మరియు కూచిపూడి నాట్యం వరల్డ్ రికార్డు కాంపిటిషన్‌లో పాల్గొని 30 నిమిషాలు నిర్విరామంగా కూచిపూడి నాట్యం చేసి విజయాన్ని సాధించి యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డు లో తన పేరు నమోదు చేసుకుని గోల్డెన్ రికార్డు వారి చేతుల మీదుగా సర్టిఫికెట్ మరియు మెడల్‌తో సత్కరించబడినది. ఈ అభినందన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుండే విద్యతో పాటు వివిధ కళలపై ఉన్న ఆసక్తికి అనుగుణంగా వారికి నిష్ణాతులైన మాస్టర్స్‌చే నైపుణ్య శిక్షణ ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డు వారు నిర్వహించిన క్లాసికల్ నైట్ ఇన్ మన ఖమ్మం భరతనాట్యం, కూచిపూడి డాన్స్ వరల్డ్ రికార్డు అటెంప్ట్‌లో బి.రిషిత కూచిపూడి నాట్యంతో 30నిమిషాలు నిర్విరామంగా నాట్యం చేసి తన సత్తా చాటి య్యునివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డు సాధించడం చాలా గొప్ప విషయం అంటూ భవిష్యత్తులో గిన్నీస్ రికార్డు సాధించాలని ఆశీర్వదిస్తూ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## దండోరా దళపతి మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు - పడిశాల భద్రయ్య

**ఖమ్మం, (జనంసాక్షి) :**
మానవతా ఉద్యమాలకు పెద్ద దిక్కుగా, సామాజిక పరివర్తకుడిగా, మాదిగల పెద్దన్నగా నిలిచిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, దండోరా దళపతి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా మాధాపురం గ్రామ మాజీ సర్పంచ్ పడిశాల భద్రయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్న నిరంతర పోరాటం దేశవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ ద్వారా సామాజిక న్యాయం, వర్గీకరణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి, దళిత బహుజన సమాజంలో చైతన్యం నింపిన మహోన్నత నాయకుడని అన్నారు. మందకృష్ణ మాదిగ ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మంతుడిగా ఉండి ఇంకా ఎన్నో ఏళ్లు ప్రజా సేవలో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## పిఆర్టియుటిఎస్ సభ్యత్వ నమోదు

### విద్యారంగంలో అనేక సమస్యలను పరిష్కరించాం

### పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు తంగేళ్ల జితేందర్ రెడ్డి

**నూతనకల్ జూలై 7 (జనంసాక్షి)**




2026 సంవత్సర సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా పి ఆర్ టి యు టి ఎస్ నూతనకల్ మండల శాఖ అధ్యక్షులు ఇరుగు సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఉప్పు నాగయ్య ల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి ప్రారంభించడం జరిగినది. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మన సంఘం అనేక సమస్యలను సాధించడం జరిగింది. పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం పోషించిన అగ్రగామి పాత్రను మరియు సంఘం యొక్క గొప్పతనాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ సీనియర్ నాయకులు శివ శంకర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ చింత రెడ్డిరామలింగారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివయ్య, చౌగాని వెంకయ్య గుండ గాని శ్రీనివాస్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు సాయిలు శ్రీవెంకన్న అవిలేష్ సురేందర్ రాములు సతీష్ సృజన్ మండల నాయకులు ఇంద్రా రెడ్డి సుధాకర్ ఇతర సీనియర్ సభ్యులు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.

## గ్రామానికి సిసి కెమెరాలు అందజేత

**తుర్కపల్లి, జూలై 7( జనంసాక్షి)**
గ్రామానికి సీసీ కెమెరాలు బహూకరించడం అభినందనీయమని సర్పంచ్ బొత్తరాములు అన్నారు. తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన కొక్కొండ వెంకమ్మ జ్ఞాపకార్థం సీఐ కొక్కొండ బాలరాజు 11 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ భద్రత కోసం గ్రామానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని,దాతల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి దాతలు సహకరించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గజం వంశీ కుమార్, వార్డు సభ్యులు జింకల అలివేలు ఎల్లేష్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.





## యువత చెడు మాదకాద్రవ్యాలకు అలవాటు పడవద్దు

### ఎస్సై ముత్తినేని సోమేశ్వర్

**ఆళ్లపల్లి జూన్ 7(జనంసాక్షి)**
మండలంలోని యువత యువకులు మాదకద్రవ్యాలు అలవాటు చేసుకోవద్దని మంచి ఉన్నతమైన చదువులు చదువుకొని మంచి ప్రయోజకులై చదువు చెప్పిన గురువులకు తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలవాలని ఆళ్లపల్లి మండల ఎస్సై ముత్తినేని సోమేశ్వరరావు మాట్లాడుతూ తెలిపారు 18 సంవత్సరాలు నిండని యువత వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారిపై తల్లిదండ్రులపై చట్ట ప్రకారం చర్య తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు మండలంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ అందుబాటులో మా పోలీస్ స్టేషన్ ఉందని గుర్తుంచుకోవాలని ప్రజల రక్షణకై మేము అందుబాటులో ఉంటామని తెలిపారు చట్టాన్ని చేతులకు తీసుకొని ఎవరైనా వ్యవహరించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసుగా ఉండటమే మా బాధ్యత అని తెలిపారు.




## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**ఖమ్మం కార్పొరేషన్, జూలై 7 (జనంసాక్షి)**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఈరోజు కాకతీయ యూనివర్సిటీ అనుబంధం పీజీ కళాశాల మరియు బీపిడి కళాశాల ఎదుట నిరసన తెలిపి అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు విద్యారంగానికి అనేక రకాల హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. ఇంకా మెరుగైన రీతిలో ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తాం, విద్యా రంగానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తాం, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న బోధన సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తాం, టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన దాదాపు 6000 పాఠశాలలను తిరిగి మెరుగైన సదుపాయాలతో పున ప్రారంభం చేస్తాం, ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేసి ప్రైవేటు ఫీజులు నిర్ణయిస్తాం ఇలా అనేక హామీల వర్షం కురిపించి అధికారాన్ని చేపట్టిన రేవంత్ సర్కార్ నేడు విద్యాశాఖ మంత్రి నియమించకుండా విద్యారంగ సమస్యల పరిష్కరించకుండా పేరుతో విగ్రహాల పేరుతో ప్రజాధనాన్ని దుబారాగా ఖర్చు చేస్తున్నారు. నేడు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్న విద్యాధికారులు పట్టించుకోవడం లేదు, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఒక బ్రాంచ్ పర్మిషన్ తో 2, 3 బ్రాంచులు నిర్వహిస్తున్న వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు, విద్యా సంవత్సరం ప్రారంభం రాకముందే ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై బుక్స్ తో వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారుఇప్పటికైనా పెండింగ్ బకాయాలను తక్షణమే చెల్లించాలి లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమం లో పి.డి.ఎస్.యూ జిల్లా ఉపాధ్యక్షులు గాంధీ, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ , నరసింహ, శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత నిబంధనలను పాటించాలి

### ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్



**ఖమ్మం కార్పొరేషన్, జూలై -07 ( జనంసాక్షి )**
వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇన్‌చార్జి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ తెలిపారు. ఖమ్మం నగరంలోని పిస్తా హౌస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఒక వినియోగదారుడు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంబంధిత రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలు, వంటశాల నిర్వహణ, ఆహార భద్రత ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా రెండు ఆహార పదార్థాల చట్టబద్ధ ( యాక్ట్ ) నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ×ఈ. శరత్× మాట్లాడుతూ, ప్రయోగశాల నివేదికలు అందిన అనంతరం వాటిలో తేలిన ఫలితాల ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఇతర ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించడంతో పాటు, నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని, ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినియోగదారులు ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రత, నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నాసిరకం, కలుషితమైన లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి రాజీ లేకుండా ఫుడ్ సేఫ్టీ శాఖ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.. సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు**

**మర్రిగూడ, జూలై 7 (జనంసాక్షి)**

ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకుడు తిరుమలేశ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ, రాష్ట్ర నాయకుడు కొమిరె స్వామి మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం అణగారిన వర్గాల హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన ఉద్యమం చారిత్రాత్మక విజయంగా నిలిచిందని పేర్కొన్నారు.వర్గీకరణ ద్వారా లభించిన అవకాశాలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగాలని, సామాజిక న్యాయం, సమానత్వ లక్ష్యాల సాధనకు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల భగత్, వెంకటేష్, ముత్యాలు, మహేష్, మైలారపు గిరీష్, ఎడ్ల ఇస్తారు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ వేడుకలు

**అడ్డగూడూర్/జులై 07(జనంసాక్షి ):**అడ్డగూడూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షలు మందకృష్ణ మాదిగ జయంతి మరియు ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భవా దినోత్సవ వేడుకలను ఎం.ఆర్.పి.ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్ లు మాట్లాడుతూ 32సంవత్సరాల క్రితం ప్రకాశం జిల్లా ఈదుముడి లో పురుడు పోసుకున్న ఎం ఆర్ పి ఎస్ నాటి నుండి నేటి వరకు ఎస్సి వర్గీకరణ కొరకే కాకుండా ఎన్నో సామజిక ఉద్యమలకు మద్దతుగా నిలిచింది అని అన్నారు 32ఏండ్ల వర్గీకరణ కోసం ఎందరో అమరులయ్యారు అని వారి అమరత్వ త్యాగమే వర్గీకరణ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం. ఆర్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ మాదిగ అడ్డగూడర్ మండల వార్డు సీనియర్ నాయకులు చుక్క యాదగిరి సభ్యులు బాలెంల సురేష్ గూడెపు పరమేష్ దర్శనాల సతీష్ బాలెంల మహేందర్ నీర్మాల వెంకటేష్ బాలెంల మల్లేష్ బాలెంల బాబు బాలెంల బాబు రావు గూడెపు నరేష్ ఇటికాల శంకర్ కందుకూరి నరేష్ గూడెపు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యకు సువర్ణావకాశం

**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలకు ఆగస్టు 7 వరకు అవకాశం**

**ఎస్టీలకు ఉచిత ప్రవేశాలు ఇకపై భువనగిరి స్టడీ సెంటర్‌లోనే సైన్స్ ప్రాక్టికల్స్: డా. గంజి రమేష్**

**భువనగిరి, జూలై 7 (జనంసాక్షి)**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలోని భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్‌లో 2026?27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆగస్టు 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ తెలిపారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచి సైన్స్ విద్యార్థులకు అవసరమైన ప్రాక్టికల్స్‌ను భువనగిరి స్టడీ సెంటర్‌లోనే నిర్వహించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన ఉన్నత విద్యను అభ్యసించేందుకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉత్తమ వేదికగా నిలుస్తోందన్నారు.ఉద్యోగులు, చదువును మధ్యలో నిలిపివేసిన వారు, గృహిణులు, ఇతర విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఎస్టీ (గిరిజన) విద్యార్థులకు డిగ్రీ కోర్సుల్లో ఉచిత ప్రవేశ సౌకర్యాన్ని కల్పించినట్లు వెల్లడించారు.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ సర్టిఫికెట్‌కు ఇతర విశ్వవిద్యాలయాల డిగ్రీలతో సమాన గుర్తింపు ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగాలకు ఈ డిగ్రీ పూర్తిగా చెల్లుబాటు అవుతుందని తెలిపారు.

అలాగే ప్రస్తుతం ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు కూడా ఆగస్టు 7వ తేదీ వరకు గడువు ఉన్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం స్టడీ సెంటర్ జాక్ట్ బొజ్జ బాలయ్యను 90005 90545 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం

**◆ఐదు నుండి 50కి పెరిగిన విద్యార్థుల సంఖ్య ◆మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్**

కొండమల్లేపల్లి, జులై 7 (జనంసాక్షి):



కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల ప్రభుత్వ బడిలో ప్రీ ప్రైమరీ(పూర్వ ప్రాథమిక) విద్యను మండల విద్యాధికారి నాగేశ్వరరావు, చింతకుంట్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నాగేశ్వరరావు నూతనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ బడి ఉండే విధంగా గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు కే సతీష్, సర్పంచ్ బోయిన శేఖర్ ల స్వయంకృషితో విద్యార్థుల సంఖ్య ఐదు నుండి 50కి పెరగడం చాలా సంతోషకర మన్నారు. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య ఉంటుందని గ్రామీణ విద్యార్థులకు అవసరమయ్యే అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న విద్యార్థులకు ఆత్మ విశ్వాసం చదువుపై ధ్యాస ఏదో సాధిం చాలనే తపన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలనే పట్టుదల గ్రామీణ విద్యార్థులకు మెండుగా ఉంటుందన్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుకున్న వారు ప్రపంచవ్యాప్తంగా బెటర్ పొజిషన్లో ఉన్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ స్తోమతకు మించి అప్పులు చేస్తూ నష్టాలకు గురికాకుండా అన్ని రకాల వసతులతో ప్రస్తుత టెక్నాలజీ ఉపయోగిస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి గ్రామ ప్రజలతో కలిసి పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సతీష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ జహిందర్, ప్రధానోపాధ్యాయురాలు మానస, పాక అనిల్, నాగేష్, ఏడుపుల ఆంజనేయులు, బట్టు ఆంజనేయులు, గుండ్ల ఆంజనేయులు, ధనలక్ష్మి రమణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం

తిరుమలగిరి (సాగర్) జూలై 07 (జనంసాక్షి):

ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో ఘనంగా జరిపారు.కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ ఏర్పుల వెంకటయ్య, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పోలే యాదయ్య సంయుక్తంగా నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాదిగ జాతి త్యాగం, ఆత్మగౌరవాన్ని బలపరిచే ఉద్యమమే ఎమ్మార్పీఎస్ అని అభివర్ణించారు. ఆయన రాజ్యాంగంలో అంబేద్కర్ ప్రకటించిన రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారం అమలు చేయాలని, ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయాన్ని సుస్థిరం చేయాలని కోరారు. వారు గత 30 సంవత్సరాలుగా ఈ భూభాగంలో ప్రజాస్వామ్య వాదులతో గొప్ప ప్రజా ఉద్యమాలు సాగినట్లు, ఎస్సీ వర్గీకరణ సాధించడంలో ప్రజల శ్రమ అమూల్యమనే విషయాన్ని గుర్తుచేశారు.కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్, ఉప సర్పంచ్ అలివేలు శ్రీను, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్ రెడ్డి, హాలియా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు ఇరిగి రామయ్య, వి హెచ్ పి ఎస్ అధ్యక్షుడు ఎస్.కె సిద్దావలి సుధాకర్ లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ లింగాల మొగులయ్య, అనుముల మహేంద్ర, గోపి, సుధాకర్, లక్ష్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

రామన్నపేట, జూలై 7 (జనంసాక్షి):

రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం మండల అధ్యక్షులు నోముల చిరంజీవి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ నాయకులు సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 33 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి సాధించిన ఘనుడు ఆయన అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితం అంకితం చేశారని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ అన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, ఉత్తటూరు సర్పంచ్ కోళ్ల రామకృష్ణ, సురేందర్రావు, బొడ్డు శంకరయ్య, మేడి శంకరయ్య, నకరికంటి మొగులయ్య, కొమ్ము రామస్వామి, నోముల ప్రవీణ్, కొమ్ము యాదయ్య, గాదే ఐలయ్య, నోముల కృష్ణ, నోముల విష్ణు, మేడి ఆంజనేయులు, మేడి స్వామి, ముత్యాల లింగయ్య, బందేల నరేష్, గాదె ప్రభాకర్, మేడి రాజు, బందెల వెంకన్న, బందెల నరసింహ, స్వామి, బలరాం, మల్లేష్, ప్రసాద్, బూడిద నర్సింహా, రవి, శంకర్, మహేష్, కృష్ణ, మహేష్ బాబు, సాయిలు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరిలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన సదస్సు

## ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా పూర్తి చేయాలి : ఆర్డీఓ కృష్ణారెడ్డి





**భువనగిరి, జూలై 7 (జనంసాక్షి)**
భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కౌన్సిల్ హాల్‌లో ఎస్‌ఐఆర్ (రాజూవఇతిజీశ్రీ ఎనిబివనిబతిలవ ఖీవలతిబతినీని) కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి పురపాలక సంఘ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ అధ్యక్షత వహించగా, రాజస్వ మండల అధికారి (ఆర్డీఓ) కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, ఎస్‌ఐఆర్ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎస్‌ఐఆర్ దరఖాస్తు ఫారాలను సక్రమంగా ఎలా పూరించాలనే అంశంపై ప్రజాప్రతినిధులు, అధికారులు, రిసోర్స్ పర్సన్లకు అవగాహన కల్పించారు. ప్రతి వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం ఇటీవల మరణించిన భువనగిరి మాజీ శాసనసభ్యుడు కొమ్మిడి నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కె. చంద్రప్రకాశ్ రెడ్డి, తహసీల్దార్ జగన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు అధికారులు, రిసోర్స్ పర్సన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివిధ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం:టి. విజయేందర్ రెడ్డి



**నల్గొండ, జూలై 7,(జనం సాక్షి):**
నల్గొండ జిల్లా క్రైస్తవ మైనారిటీలకు తెలంగాణ క్రైస్తవ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ శుభవార్త తెలిపింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి కుట్టు మిషన్లు, చిన్న వ్యాపార యూనిట్లు (పెట్టీ బిజినెస్), ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి టీ. విజయేందర్ రెడ్డి తెలిపారు. కుట్టు మిషన్, చిన్న వ్యాపార యూనిట్లకు 21 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు గల క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు, ఈ-బైక్, ఈ-స్కూటీ, మోటార్ బైక్ పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షల లోపు ఉండాలి. అర్హులైన వారు జూలై 18 సాయంత్రం 5 గంటలలోపు tsobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అర్హులైన క్రైస్తవ మైనారిటీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల ప్రయోజనాలను పొందాలని జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి టీ. విజయేందర్ రెడ్డి కోరారు.



కొండమల్లేపల్లి మండల పరిధిలోని దోనియాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఏబీసీడీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటా లు చేశామన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులు. ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్, మండల అధ్యక్షుడు ఏదుల ఎల్లయ్య, ధోనియాల గ్రామ సర్పంచ్ ఇరిగి రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ దోనియాల గ్రామ శాఖ అధ్యక్షుడు అందుగుల, శ్రీను ఉపాధ్యక్షుడు ఎలిమినేటి నరేష్, మాజీ ఉపసర్పంచ్ ఐతపాక సురేష్ ఎలిమినేటి లక్ష్మయ్య, మద్దిమడుగు ఎల్లయ్య, ఎలిమినేటి రాములు, మద్దిమడుగు అంజయ్య, అందుగుల లక్ష్మయ్య, ఆడెపు మల్లయ్య, అందుగుల అల్లాజి, బుడిగపాక ఆంజనేయులు, ఎలిమినేటీ కాశయ్య, బుడిగపాక హరీష్, ఎలిమినేటి గిరి, మేకల శ్రీకాంత్, బుడిగపాక అనిల్, బుడిగపాక నరసింహ, మేకల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి, జనంసాక్షి.**

# భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేసిన రాజ్యాధికార సమరభేరి సభ

## టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్



సూర్యాపేట (జనంసాక్షి):
ఇటీవల భువనగిరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాధికార సమరభేరి సభ బడుగు, బలహీన వర్గాల సమాజానికి కొత్త దిశను చూపిందని, ఆ సభ ద్వారా పార్టీ భవిష్యత్ కార్యాచరణను స్పష్టంగా ప్రకటించిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఆర్పీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల క్రితం ప్రజా చర్చ నుంచి దూరమైన భూ సమస్యను తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మళ్లీ ప్రజల ముందుకు తీసుకువచ్చి రాజకీయ ఎజెండాగా మార్చారని పేర్కొన్నారు. భూములను ఆక్రమించి, వాటి ద్వారా సంపదను కూడబెట్టిన ఆధిపత్య వర్గాలు ఆర్థిక, రాజకీయ అధికారాన్ని తమ చేతుల్లో కేంద్రీకరించుకున్నాయని అన్నారు. భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదని, సామాజిక ఆధిపత్యానికి మూలాధారమని అన్నారు. అక్రమంగా కూడబెట్టిన భూములను గుర్తించి భూమి లేని పేదలకు పంపిణీ చేయాలనే లక్ష్యంతోనే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ అంశాన్నే భువనగిరి సభ ప్రజల ముందు స్పష్టంగా ఉంచిందన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, జనాభాకు తగిన రాజకీయ వాటా సాధించే దిశగా ప్రజలను చైతన్యపరచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యువత, కార్యకర్తలు గ్రామ గ్రామాన భువనగిరి సభ సందేశాన్ని తీసుకెళ్లి ప్రజల్లో విస్తృత చర్చకు దారితీయాలని, సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో సామాజిక న్యాయం ఆధారంగా తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని, భువనగిరి సభ ఆ లక్ష్యానికి నాంది పలికిందని పేర్కొన్నారు. భువనగిరి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నారాయణదాసు కవిత, ఆత్మకూర్ (ఎస్) మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరాల రమేష్ యాదవ్, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు కోల కరుణాకర్, బొమ్మగాని సైదులు, మామిడి శోభన్, బోడపట్ల మధు గౌడ్, లింగాల సైదులు, భారీ ఖాన్, వట్టె లింగరాజు, భారీ భాయ్, వెంకటేష్, విజయ్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జల్మాలకుంట తండాలో ఘనంగా సీత్ల భవాని పండుగ

◆ సాంప్రదాయ బద్ధంగా లంబాడీల తొలి పండుగ

◆ గ్రామ సర్పంచ్ జామా నాయక్ ఆధ్వర్యంలో పూజలు



**పెన్ పహాడ్ జూలై 7 (జనం సాక్షి) :**
మండల పరిధిలోని జల్మాలకుంట తండా గ్రామంలో లంబాడీల ఆరాధ్య తొలి పండుగైన సీత్ల భవాని (సీతల యాడి) పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాసంలో తొలకరి చినుకులతో ప్రారంభమయ్యే ఈ పండుగను తండావాసులంతా ఒకచోట చేరి వైభవంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ భూక్య జామానాయక్ ఆధ్వర్యంలో కార్బరీ, డప్పు వాయిద్యాల నడుమ గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తులను ధరించి పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బోనం ప్రసాదాన్ని వండి నెత్తిన ఎత్తుకొని తండా శివారులో ఏర్పాటు చేసిన ఏడుగురు (సప్త మాతృకలు) దేవతల వద్దకు ఊరేగింపుల మధ్య చేరుకొని దేవతల స్వరూపమైన సీత్ల భవాని, లుకడ్యా దేవ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బోనాలు సమర్పించారు. గ్రామంలో పశు సంపద, గొర్రెలు, మేకలు, కోళ్లకు ఎలాంటి అంటువ్యాధులు సోకకుండా గ్రామం సుభిక్షంగా ఉండాలని పశువుల కాపరులు, గ్రామ పెద్దలు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గొర్రెలు, మేకలను బలి ఇచ్చి పూజ స్థలంలో వేసిన దాటుడు (పవిత్ర రేఖ) మీదుగా పశువులను దాటించి మొక్కులు తీర్చుకున్నారు ఈ పండుగలో యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పండుగను నిర్వహించగా గ్రామంలో సందడి నెలకొన్నది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నునావత్ వీరమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ భూక్య వీరన్న, గ్రామ పెద్దలు భూక్య బాషా నాయక్, నునావత్తు లాలు నాయక్, నూనావత్ కోటయ్య, భూక్య బాలకోట, లావూరి హాము, ధారావతు సోముల, బానోతు రామ, నునావత్తు గోవిందు, నునావత్తు రవీందర్, దీరావత్ నాగేందర్, భూక్య సోముల, నునావత్ నరేష్, భూక్య రూప్ల, లావూరి హరియ, నునావత్ అంజయ్య, మంచ, బద్రు, జయరాం, యలమంద, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు...

# కేజీబీవీ లో మహిళ గెస్ట్ ఆచార్యుల నియామకానికి దరఖాస్తులకు ఆహ్వానం



**తిరుమలగిరి (సాగర్), జూలై 07 (జనం సాక్షి):**
మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యా సంస్థలో ఇంటర్ ఓఖఊచి (ముఖ్య ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ) ఒకేషనల్ కోర్సు బోధన కోసం తాత్కాలిక ప్రాతిపదికన మహిళ గెస్ట్ అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తిరుమలగిరి కేజీబీవీ కళాశాల ఎస్ఓ కవిత ఒక ప్రకటన లో తెలిపారు .అభ్యర్థులు ఎంఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణులు అయి ఉండాలి , కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఈనెల 08-07-2026 నుండి 10-07-2026 మధ్యకాలంలో కేజీబీవీ కళాశాలలో సమర్పించాలని కోరారు. మండలం మండల వాసులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. గెస్ట్ అధ్యాపక నియామ కానికి సంబంధించిన పూర్తి వివరాలు లేదా సమాచారం కోసం 9866317346 ఫోన్ నెంబర్ ద్వారా స్పెషల్ ఆఫీసర్ కవితను సంప్రదించాలని ప్రకటనలో సూచించారు.

# సీత్లా పండుగను ఘనంగా నిర్వహించిన గిరిజనులు

**నూతనకల్ జూలై 7(జనం సాక్షి):** గిరిజనులైన లంబాడీలు బంజారాలు ఎంతో పవిత్రత్తో జరుపుకొనే పండుగ సీత్లా పండుగ మంగళవారం మండల వ్యాప్తంగా గిరిజన తండాలు గుగులోత్ తండా సోమ్లా తండా టీక్యా తండా బక్క హేమ్ల తండా కొత్త తండాలలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారు ఉన్న ప్రదేశానికి వస్తారు మేమంతా కలసి ఆటపాటలతో ప్రత్యేక పూజలు చేస్తాము అమ్మవారికి నైవేద్యం లాప్సి పాయసం పెడతాం కోళ్లు మేకలను బలిచ్చి పశువులను దాటిస్తాం అని కుల పెద్దలు చెబుతున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు గుగులోతు కోటేష్ నాయక్, జ్యోతి సుధాకర్ నాయక్ శంకర్ నాయక్ కృష్ణా నాయక్ గిరిజన మహిళలు యువతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.